అభివృద్ధి పనులు ప్రారంభం



కాలనీవాసులతో కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: బలరాంనగర్‌లో రూ.28 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రైనేజీ పైప్‌లైను పనులను కార్పొరేటర్ శ్రవణ్ శనివారం ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో చాలా ఏళ్లుగా రోడ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటికే కొన్ని వీధుల్లో రోడ్ల నిర్మాణం ప్రారంభమైందని, మిగతా వాటిలో పూర్తి చేస్తామన్నారు. ఏఈ నవీన్, వీఐ రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ద్వారకా కృష్ణుడిగా వెంకన్న



మల్కాజిగిరి: శ్రావణ మాసం తొలి శనివారం సందర్భంగా ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌ను ద్వారకలోని కృష్ణుడి అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించామని ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: నాచారం డివిజన్ అన్నపూర్ణకాలనీ సమీపంలో సర్వేనంబర్ 106, 107 ఇండస్ట్రియల్ బఫర్‌జోన్ ఖాళీ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌కు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాచారం ఇండస్ట్రియల్ ఏరియా, అన్నపూర్ణ కాలనీ రెసిడెన్షియల్ ఏరియాకు 100 ఫీట్ వెడల్పుతో బఫర్‌జోన్ ఉండాలన్నారు. ఈ మార్గం గుండానే స్కూల్ విద్యార్థులు కూడా రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. కబ్జాదారులు ఆ స్థలంపై కన్నేసి ఆక్రమించి ప్రహరీ నిర్మించడంతో విద్యార్థులకు ఏడాది పాటు స్కూల్‌కు వెళ్లేందుకు దారి లేకుండా పోయిందన్నారు. అప్పుడు రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని ప్రహరీని తొలగించారని, ప్రస్తుతం తిరిగి నిర్మాణాలు చేపట్టి దారి లేకుండా చేస్తున్నారని తెలిపారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జెడ్సీని కోరినట్లు చెప్పారు. బీజేపీ నేతలు గోపాల్‌గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి, గోపి పాల్గొన్నారు.

ఘనంగా 'ఇన్వెస్టిచర్' వేడుకలు

మల్లాపూర్: నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ ఇన్వెస్టిచర్ వేడుకలు శనివారం స్వాగత్ కన్వెన్షన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ ఎస్వీ.రామారావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సులువుగా సాధించే వీలుంటుందన్నారు. స్కూల్ చైర్మన్ నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణ , వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకగా 'మౌంట్ ఫోర్డ్‌లిట్ ఫెస్ట్'

ఉప్పల్: లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 'మౌంట్ ఫోర్డ్ లిట్ ఫెస్ట్'ను విద్యార్థులు కోలాహలాల మధ్య వేడుకగా నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంటినెంటల్ ఆసుపత్రి డయాబెటాలజిస్ట్ డా.ఆశిష్‌చౌహాన్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులంతా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. తాము ఎంచుకున్న రంగంలో క్రమశిక్షణ, అంకితభావం చాలా ముఖ్యమన్నారు. ప్రొఫెసర్ అనంతసుధాకర్, లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ అరుణ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చోరీ నిందితుల రిమాండ్

3 ల్యాప్‌టాప్స్, 12 సెల్‌ఫోన్ల రికవరీ

మేడిపల్లి: ల్యాప్‌టాప్స్, సెల్‌ఫోన్లను దొంగిలించే ముగ్గురు నిందితులకు రిమాండ్ విధించారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన మాధురి శ్రీలక్ష్మి(24)తన స్నేహితురాలితో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కెనరానగర్‌లోని జీఎంఆర్ గర్ల్స్ హాస్టల్‌లో ఉంటూ.. ప్రైవేట్ జాబ్ చేస్తుంది. ఈనెల 20న తన రూంలో 3 ల్యాప్‌ట్యాప్‌లు కనిపించకపోవడంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. సీసీఫుటేజీ ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో నిందితులు కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన దీపిక(27)బస్వరాజ(21)సూర్య(22)లుగా గుర్తించారు. హైటెక్ సిటీలో కూడా 12సెల్ ఫోన్లను దొంగిలించినట్లు విచారణలో తేలింది. నిందితుల నుంచి 3 ల్యాప్‌టాప్స్, 12సెల్ ఫోన్లను రికవరీ చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి తెలిపారు.

తవ్వారు.. వదిలేశారు !

మరమ్మతులకు నోచుకోని రహదారులు

- 4 రోజులుగా కురుస్తున్న వర్షానికి బురదమయంగా రోడ్లు
- తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు



అల్వాల్ నవకళ కేంద్రం వద్ద రోడ్డు దుస్థితి

అల్వాల్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తున్న ఈ రహదారి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. నెల రోజుల క్రితం తవ్వి మరమ్మత్తులు చేయకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అల్వాల్ సర్కిల్ పరిధిలో..

సర్కిల్‌లో ముఖ్యమైన కార్యాలయాలతో పాటు పోలీస్‌స్టేషన్, జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం, బాలాజీ వేంకటేశ్వరస్వామి, పాండురంగ ఆలయం లాంటి ప్రధాన ఆలయాలకు వెళ్లే రహదారి కావడంతో నిత్యం వేలాదిమంది ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై చిన్న గుంతలు ఉన్నాయని మరమ్మతుల పేరుతో రోడ్డు తవ్వి నెల రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయలేకపోవడంతో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఉత్సవాల్లోనూ అవస్థలు..

ఇటీవల జరిగిన బోనాల ఉత్సవంలో సైతం భక్తులు బురద నీటిలోకి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు మీదుగా ప్రయాణించే అధికారులు, సిబ్బంది సైతం పట్టించుకోకపోవడంపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోడుప్పల్: గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. శనివారం బోడుప్పల్‌లో ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభాలు, కరెంట్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను తాకొద్దన్నారు. రోడ్లపై ఎక్కడైన మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్న సమాచారం అందించాలని కోరారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లు, పాత గోడలు ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండొద్దని సూచించారు. వర్షం కురిసేటప్పుడు చెట్ల కింద నిలబడి, కూర్చొని ఉండొద్దని, చిన్న పిల్లలను ఆరు బయట ఆడుకోవడానికి పంపించొద్దని కమిషనర్ సూచించారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఫిర్యాదు



రామంతాపూర్ : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు పటేల్ శనివారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డికి ఫిర్యాదు చేశారు. యూత్ కాంగ్రెస్ నేతలు సచిన్, అశోక్, వాసునాయక్, నవకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు శనివారం కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్, నవీన్, మహేందర్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు కిషోర్, గణేష్, తరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: విద్యార్థుల అభిరుచులకు తగినట్లుగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జరిగిన నారాయణ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా సాధన చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి చదవడం కాకుండా ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యానికి చేరువవుతారన్నారు. కళాశాల జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుకుమార్‌రెడ్డి, డీన్ పవన్‌కుమార్, స్థానిక నేతలు నేమూరి మహేష్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం, ప్రసాద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు..

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాచారం అన్నపూర్ణ కాలనీలో నిర్మించే సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులు వారిని శాలువాలతో సత్కరించారు. డీఈ బాలకృష్ణ, ఏఈ వినీత్, బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు



పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్ : డివిజన్ పరిధిలో కొంతమంది జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య జవాన్లు, ఎస్‌ఎఫ్‌ఐలు స్వీపర్లు సమయపాలన పాటించడం లేదని కార్పొరేటర్ శ్రీవాణి అన్నారు. సమయానికి రాకున్నా రిజిష్టర్‌లో పేరు నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అలాంటి వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకునేలా సిఫార్సు చేస్తామన్నారు. జోరుగా వర్షాలు పడుతున్న కారణంగా బస్తీలు, కాలనీలో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు పారిశుద్ధ్య పనులు సమర్ధవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శానిటరీ డిప్యూటీ ఇంజినీర్ చందన, జవాన్ శ్రీశైలం, ఎస్‌ఎఫ్‌ఐలు బిక్షపతి, బాబురావు, కిషోర్, సతీష్, చంద్రకాంత్ తదితరులున్నారు.

పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు రద్దు

- హైకోర్టును ఆశ్రయించిన ఆలయ ఫౌండర్ చైర్మన్
- ట్రస్టు బోర్డును రద్దు చేస్తూ తీర్పునిచ్చిన హైకోర్టు

కుషాయిగూడ: ఇటీవల నియమించిన కుషాయిగూడ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టు బోర్డు కమిటీని రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈనెల 11న కుషాయిగూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 13 మంది ట్రస్టు బోర్డు సభ్యులను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అదే రోజు నియమించబడిన కమిటీ సభ్యులతో ఎండోన్‌మెంట్ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రమాణ స్వీకారం కూడా చేయించారు. దీనిని వ్యతిరేకిస్తూ.. ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ వుప్పల యాదగిరిరెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఫౌండర్ ట్రస్టు ఆధ్వర్యంలోనే నిర్వహణ జరిగేలా చూడాలంటూ కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం ఇటీవల ప్రభుత్వం జారీచేసిన కుషాయిగూడ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఉత్తర్వులను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని తీర్పులో పేర్కొంది. దీనిపై ఆలయ ఈఓ వీరేశంను వివరణ కోరగా.. ట్రస్టుబోర్డు అంశం తమ పరిధిలోకి రాదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన విషయమని వివరించారు.

ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

కుషాయిగూడ: ఆరోగ్య సమస్యలుంటే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి వైద్య సాయం పొందాలని తెలంగాణ రాష్ట్ర వైద్య,విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నరేందర్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మేడ్చల్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరితో కలిసి కుషాయిగూడ ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధుల పరిస్థితిపై సమీక్షించారు. వైరల్ ఫీవర్లు, డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ల్యాబ్ పనితీరు, మందుల నిల్వలు వంటి పలు అంశాలపై సిబ్బందితో సమీక్ష చేశారు. ప్రజలు స్వచ్ఛతపై దృష్టిసారించి రోగాల నుంచి రక్షించుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీదేవి, కుషాయిగూడ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ రామదేవి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

కాప్రా: జమ్మిగడ్డలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేందర్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ల్యాబ్‌కిట్స్, మెడిసిన్ పూర్తిస్థాయిలో ఉన్నాయా.. లేదా అని ఆరా తీశారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుప్రియ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు

బోడుప్పల్: చెంగిచర్లలోని ఆలయాలు బోనాల ఉత్సవాలకు ముస్తాబైనట్లు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం చెంగిచెర్లలో ఆయన మాట్లాడుతూ.. పోచమ్మ, కొండ పోచమ్మ, కట్ట మైసమ్మ, ఈదమ్మ, బంగారు మైసమ్మ, ఏడు గుడులు, గడి మైసమ్మ , కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో బోనాల ఉత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం



మల్కాజిగిరి: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ మల్కాజిగిరి సేవలను విస్తృతం చేస్తామని నూతన అధ్యక్షుడు లయన్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం సఫిల్‌గూడలోని జైన్ బాలాజీ క్లబ్‌లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా నటరాజ్ రంగోజు, కోశాధికారిగా వేణుగోపాల్‌తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. క్లైం క్రిష్టారెడ్డి, సురేష్, ఈటల సమ్మయ్య, లింగారెడ్డి, బాలచందర్‌గౌడ్, రవియాదవ్,సంపత్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.1.20 కోట్లతో బాక్స్ డ్రెయిన్ పనులు

కాప్రా: దాబాగార్డెన్ నాలా వద్ద రూ. 1.20 కోట్లతో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులు ప్రారంభమయ్యాయి. శనివారం ఈ పనులను స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిగూడ పరిసర ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, తన దృష్టికి అనేకసార్లు తీసుకొచ్చినా.. గత ప్రభుత్వాల అలసత్వంతో సమస్యను పరిష్కరించలేకపోయానన్నారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. డివిజన్‌లో ప్రతినెల రూ. 2 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ డీఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, కాంగ్రెస్ నేతలు విఠల్ నాయక్, నాగేషు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన



ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నృత్యాలయ స్కూల్ ఆఫ్ డాన్స్ నిర్వాహకురాలు హరిణి గౌతమ్ శిష్యబృందంచే నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

స్థానిక సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో ఎస్‌ఎండీసీ కాలనీవాసులు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ ఎస్‌ఎండీసీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొన్ని వీధుల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, తాగునీరు తగినంత ప్రెషర్ రావడం లేదని, బండచెరువుకు దగ్గరగా ఉండటంతో దోమల బెడద అధికంగా ఉందని ఫాగింగ్‌కు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శానిటేషన్ మెరుగుపరచాలని కోరామని, దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. వరలక్ష్మి, ప్రభాకర్‌గౌడ్, సాయికృష్ణ, శరత్‌కుమార్, ఎంఎస్.నారాయణ, శ్రీనివాస్, వెంకటాచారి, మోహన్‌రావు, తేజ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం



వన మహోత్సవంలో మొక్కలు నాటుతున్న కమిషనర్ శైలజ

బోడుప్పల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. శనివారం చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలు నాటడం వల్ల వర్షాలు పడడంతో పాటు ప్రతి ఒక్కరికీ ఆక్సిజన్ అందుతుందన్నారు. కరోనా సమయంలో చాలా మందికి ఆక్సిజన్ అందక చనిపోయారన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో తల్లి పేరుపై ఓ మొక్క, తండ్రి పేరుతో మరో మొక్క నాటాలన్నారు. స్కూల్ డైరెక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నీలిమా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి రక్షణ కిట్ల పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న కమిషనర్ త్రిలేశ్వర్‌రావు



సేఫ్టీ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి నగర కమిషనర్ త్రిలేశ్వర్‌రావు రెయిన్‌కోట్స్, పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిశుభ్రతకు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ.. ప్రతి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్మికులు వర్షంలో పనిచేస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డీఈ సాయినాథ్‌గౌడ్, ఏఈ వినిల్‌కుమార్‌గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిషోర్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ బాలమురళీకృష్ణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సేఫ్టీ కిట్ల పంపిణీ..

మౌలాలి: సంతోషిమానగర్ కమ్యూనిటీహాల్‌లో స్థానిక కార్పొరేటర్ సునీత పలువురు పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. శనివారం మల్కాజ్‌గిరి శానిటేషన్ అధికారి శ్రీనివాస్ పారిశుద్ధ్య సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. భారతి, అంజమ్మ, కిష్టమ్మ, అజయ్, రాజ్యలక్ష్మి, మనీషా, వెంకటేష్, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

4 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుసున్న భారీవర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మౌలాలి కార్పొరేటర్ సునీత అన్నారు. డివిజన్ పరిధిలోని ఎంజేకాలనీలో శనివారం పర్యటించిన ఆమె స్థానికి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కాలనీ ప్రతినిధులు ప్రసాద్‌చౌదరి, శాంతారావు, సాయిబాబా, దేవేందర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

అల్వాల్: దేశ రక్షణ కోసం అమరులైన సైనికుల త్యాగాలు మరువలేనివని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా పబ్లిసిటీ సెక్రటరీ సుజాత అన్నారు. కార్గిల్ దివాస్‌ను పురస్కరించుకుని మచ్చబొల్లారంలోని కార్గిల్ హీరో రామ్‌చందర్ విగ్రహం వద్ద వారు నివాళులర్పించారు. నాయకులు ప్రసన్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రపతి భవన్ కార్గిల్ విజయ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కార్గిల్ విజయ్ దివస్‌లో విద్యార్థులు

మల్కాజిగిరి: రాష్ట్రపతిభవన్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో సఫిల్‌గూడలోని సెయింట్ సాయి విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకుల ఆహ్వానంతో శనివారం వెళ్లిన విద్యార్థులు జాతీయజెండా నమూనా ప్రదర్శనలో అలరించారు. స్కూల్ చైర్మన్ హరిచరణ్, ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకులు నందిని, ప్రియదర్శిని, రజిత, ఆశా పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం



క్రిక్‌బాక్స్ క్రికెట్‌ను ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటుగా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పీఅండ్‌టీ కాలనీ రోడ్డునెంబర్–3లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిక్‌బాక్స్ క్రికెట్‌ను మాజీ మేయర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ బిల్డర్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, పైళ్ల ప్రభాకర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.